క్లుప్తంగా

అక్షరాభ్యాసం



మహబూబాబాద్ అర్బన్: మానుకోట మున్సిపల్ పరిధిలోని జమాండ్లపల్లిలో వసంతపంచమి సందర్భంగా ఏకలవ్య విద్యాలయం ఫ్రెండ్స్ ఆఫ్ ట్రైబెల్స్ సొసైటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రెండో వార్డు అధ్యక్షుడు చిట్టోజు పాపయ్యచారి పలుక బలపంతో చిన్నారులకు అక్షరాభ్యాసం ఆదివారం చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు నవీన్, చిటోజు రాజేశ్వరి, నందిని, అశోక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వసతులు కల్పిస్తాం..

ఎంఈఓ లక్ష్మణ్ నాయక్



పరిశీలిస్తున్న ఎంఈఓ లక్ష్మణ్ నాయక్

సాక్షి ఎఫెక్ట్..

దోర్నకల్: హరిచంద్ర తండా ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్స్‌తోపాటు ఇతర వసతులు కల్పిస్తామని ఎంఈఓ ఆంగోత్ లక్ష్మణ్ నాయక్ తెలిపారు. సాక్షి దినపత్రికలో ప్రచురితమైన కథనంపై స్పందించిన ఆయన ఆదివారం పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ పూర్తయిన తర్వాత మన ఊరు, మన బడి కార్యక్రమంలో భాగంగా టాయిటెట్లు, వంటగది పనులు పూర్తిచేస్తామని తెలిపారు. ప్రస్తుతం పాఠశాలలో ఉన్న రెండు టాయిలెట్లను విద్యార్థులకు కేటాయిస్తామన్నారు. ఆయన వెంట పాఠశాల హెచ్‌ఎం సీనయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

చేయూత

కురవి: మండలంలోని బలపాల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందిన కొండమీది రమ్య కుటుంబానికి గ్రామంలోని ఆర్సీఎం చర్చి రెవరెండ్ ఫాదర్ బెజ్జం ప్రకాశ్, బ్రదర్ రీగన్‌ల ఆధ్వర్యంలో శనివారం రాత్రి 50 కేజీల బియ్యం అందజేశారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఫాదర్ బెజ్జం ప్రకాష్ మాట్లాడుతూ.. బలపాల చర్చి, సంఘంలో ఎవరికి కష్టం వచ్చిన మీకు తోడుగా ఉంటామని తెలిపారు. ధైర్యంగా ఉండాలని సూచించారు.

లింగమంతుల ఆలయంలో దిష్టిపూజ



బయ్యారం: ఈ నెల 16న జరగనున్న లింగమంతుల జాతరను పురస్కరించుకొని ఆదివారం బయ్యారంలోని లింగమంతుల ఆలయం వద్ద దిష్టిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జాతరను విజయవంతం చేయాలని వేడుకున్నారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మల్లయ్య, శ్రీశైలం, నాగభూషణం, ఐలయ్య, లింగయ్య, వీరన్న, గణేశ్, గోవర్ధన్, శివ, లోకేశ్, సాయి, వినిత్, రా మకృష్ణ, వంశీ, చందు, మహేశ్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



మరిపెడ రూరల్: మరిపెడ మండలం వీరారం గ్రామంలోని బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ (సీఐటీయూ) అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన గ్రామ కమిటీని ఈ సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గంట భద్రయ్య, కార్యదర్శిగా కొప్పుల లచ్చయ్య, కోశాధికారిగా కొమ్ము శ్రీరాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సుంకరి వెంకన్న, పున్నయ్య, బల్లెం వెంకన్న, రవి, వీరన్న, రమేష్, సోమయ్య, కుమార్ పాల్గొన్నారు.

హెల్త్ క్యాంపులు నిర్వహించాలి

నెహ్రూసెంటర్: ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో ప్రతి నెలా హెల్త్ క్యాంపులు నిర్వహించి విద్యార్థులు ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రావణ్ డిమాండ్ చేశారు. కేసముద్రం హాస్టల్ విద్యార్థులు అనారోగ్యంతో ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా వారిని ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల ఆరోగ్యంపై అధికారులు, హాస్టల్ అధికారులు శ్రద్ధ వహించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మేక వెంకటేశ్ పాల్గొన్నారు.

కూలిన కంపోస్టు షెడ్డు

పట్టించుకోని సంబంధిత అధికారులు

- లక్షల రూపాయల ప్రజాధనం వృథా
- షెడ్డును పునరుద్ధరించాలని గ్రామస్తుల డిమాండ్



వెంకట్యతండాలో కంపోస్టు షెడ్డు పరిస్థితి

మరిపెడ రూరల్: మరిపెడ మండలం ఆనెపురం రెవెన్యూ పరిధిలోని వెంకట్యతండా గ్రామ పంచాయతీలో రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన కంపోస్టు షెడ్డు కుప్పకూలింది. గత ఏడాదిలో వచ్చిన గాలిదుమారానికి షెడ్డు పూర్తిగా నేలమట్టమైంది. అయినప్పటికీ సంబంధిత గ్రామస్థాయి అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీకి ఒక కంపోస్టు షెడ్డును గ్రామ శివారుల్లో రూ.2.20 లక్షలు వెచ్చించి నిర్మించారు. ఈ క్రమంలో వెంకట్యతండా శివారులో ఉపాధి హామీ పథకం నిధులు వెచ్చించి 2022లో నిర్మించారు. నాణ్యతాలోపంతో నిర్మించిన షెడ్డు గాలికి నేలమట్టం అయింది. తడి, పొడి చెత్త పోసే గదుల గోడలు ధ్వంసమయ్యాయి. షెడ్డు ప్రదేశంలో ప్రస్తుతం కేవలం ఇనుప స్తంభాలు మాత్రమే దర్శనమిస్తుండడం గమనార్హం.

నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం..

గ్రామంలో కంపోస్టు షెడ్డును నిర్మించి గ్రామంలోని వ్యర్థ పదార్థాలను తరలించి వాటితో ఎరువు తయారు చేసి రైతులకు విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పొడి చెత్తను రీ సైక్లింగ్ చేయాలని అధికారులు నిర్దేశించారు. కానీ, ఇక్కడ ఏది జరగక పోగా కంపోస్టు షెడ్డు నేటమట్టమైంది. అయితే షెడ్డు కూలిపోయి 6 నెలలను దాటినా కూలిన షెడ్డు వైపు అధికారులు కన్నెత్తి చూడడం లేదన్న ఆరోపణలు వినవస్తున్నాయి. రూ.లక్షల్లో ప్రజాధనం వెచ్చించి నిర్మించిన కంపోస్టు షెడ్లను గాలికి వదిలేస్తున్నారని గ్రామ ప్రజలు అంటున్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఇదే తరహాలో దాదాపు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి నేలమట్టమైన షెడ్డును పునరుద్ధరించి వినియోగంలోకి తేవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

హెడ్‌కానిస్టేబుల్ కుటుంబాన్ని ఆదుకుంటాం

- ఎస్పీ సుధీర్ రాంనాథ్‌కేకన్



సోమేశ్వర్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్పీ, తదితరులు

దంతాలపల్లి: దోర్నకల్ పోలీస్ స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ శనివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందిన సోమేశ్వర్ కుటుంబాన్ని ఆదుకుంటామని ఎస్పీ సుధీర్ రాంనాథ్‌కేకన్ అన్నా రు. ఆదివారం మండలంలోని పెద్దముప్పారం గ్రామంలోని సోమేశ్వర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ.. పోలీస్ శాఖ తరఫున అందాల్సిన బెనిఫిట్స్ త్వరగా వచ్చేలా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో తొర్రూరు, మహబూబాబాద్ డీఎస్పీలు కృష్ణకిషోర్, తిరుపతిరావు, సీఐలు గణేశ్, రాజేశ్, ఎస్సైలు రాజు, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం శాఖ కమిటీ ఎన్నిక



వెంకన్న, నరేశ్

నెహ్రూసెంటర్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బేతోలు శాఖ కార్యదర్శిగా ఏనుగంటి వెంకన్న, సహాయ కార్యదర్శి పూసపాటి నరేశ్‌తోపాటు 13 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు సీపీఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాంనాయక్, ఆరో వార్డు ఇన్‌చార్జ్ మహ్మద్ రజాక్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా సీతారాంనాయక్ మాట్లాడుతూ.. నిత్యం ప్రజల పక్షాన పోరాడుతూ కష్టజీవులకు అండగా నిలిచేది సీపీఎం అని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజల పక్షాన సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

మాజీ మంత్రి రెడ్యానాయక్ పాలేరు ఆత్మహత్యాయత్నం

- మధ్యాహ్నం వరకు మాజీ మంత్రి సతీమణి కొట్టిందంటూ ఆరోపణ
- తర్వాత మారిన సీన్



చికిత్స పొందుతున్న యాకూబ్

చిన్నగూడూరు: మండలంలోని ఉగ్గంపల్లిలో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పాలేరు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మధ్యాహ్నం వరకు బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. ఉగ్గంపల్లికి చెందిన యాకూబ్ మూడేళ్లుగా రెడ్యానాయక్ వ్యవసాయ క్షేత్రంలో పాలేరుగా పని చేస్తున్నాడు. పనికి వెళ్లడం ఆలస్యం కావడంతో రెడ్యా సతీమణి.. ఇంటికి వచ్చి తనపై చేయి చేసుకుందని యాకూబ్ తెలిపాడు. దీంతో తోటలో పురుగుల మందు తాగిన అతడిని స్థానికులు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు. రెడ్యా సతీమణి కొట్టడంతోనే ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు మధ్యాహ్నం వరకు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మధ్యాహ్నం తర్వాత సీన్ మారింది. ఇదే విషయంపై 'రెడ్యానాయక్ సతీమణి అయిన మా చిన్నమ్మకు నాకు ఎలాంటి గొడవ లేదు. కొందరు చెప్పమంటే అలా చెప్పాను' అని యాకూబ్ మాట్లాడిన మరో వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇదే విషయమై ఎస్సై ఘూన్సీని వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

మద్యం మత్తులో బస్సు టైర్ల కింద చేయి పెట్టిన వ్యక్తి



నుజ్జునుజ్జయిన చేతి వేళ్లు

దంతాలపల్లి: మద్యం మత్తులో ఓ వ్యక్తి బస్సు టైర్ల కింది చేయిపెట్టిన ఘటన ఆదివారం రాత్రి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం .. ఖమ్మం డిపోకు చెందిన బస్సు వరంగల్ నుంచి ఖమ్మం వెళ్తూ దంతాలపల్లి మండల కేంద్రానికి చేరుకుంది. ఈ క్రమంలో నెల్లికుదురు మండలం ఎర్రబెల్లి గూడెం గ్రామానికి చెందిన బిట్ల రమేశ్ మద్యం మత్తులో బస్సు టైర్ల కింద చేయి పెట్టాడు. ఈ ఘటనలో అతని చేతి వేళ్లు పూర్తిగా నుజ్జునుజ్జయ్యాయి. రమేశ్ కూడా తొర్రూరు బస్ డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తూ కొన్ని రోజులుగా డ్యూటీ సరిగ్గా చేయకుండా తిరుగుతున్నాడని సమాచారం. విధులు కూడా నిర్వహించడంలేదని తెలిసింది. బస్సు డ్రైవర్, కండక్టర్ స్థానికుల సాయంతో చికిత్స నిమిత్తం ఓ వాహనంలో మహబూబాబాద్ ఏరియా తరలించారు.

నమ్మించి మోసం చేశారు..

- పోలీసులను ఆశ్రయించిన బాధితులు



వెంచర్ వద్ద పరిశీలించిన బాధితులు

కురవి: మండల కేంద్రం శివారులో వెంచర్ చేసి ప్లాట్లలో శ్రీగంధం, మలబారు వేప మొక్కలను నాటి ప్లాట్లను ఇస్తామని నమ్మించి మోసం చేశారని ఆదివారం బాధితులు కురవి పోలీసులను ఆశ్రయించారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన దాసరాజు శ్రీనివాస్, రమావత్ నాగునాయక్, పగడాల ఉపేందర్ రెడ్డి, వర్రా రాజశేఖర్‌రెడ్డి, రమావత్ దేవులా, రూపావత్ నాగరాజు, రమావత్ చుక్కమ్మలు తాము కొనుగోలు చేసిన ప్లాట్ల వద్దకు ఆదివారం వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ... ఖమ్మం జిల్లా కేంద్రానికి చెందిన బానోత్ శేఖర్, బానోత్ రాజు, గుగులోత్ రాజారావు.. 2019లో భవ్యశ్రీ ఎస్టేట్‌ను స్థాపించారని తెలిపారు. కురవి శివారు రామచంద్రాపురం వెళ్లే మార్గంలో 17 ఎకరాల్లో వెంచర్ ఏర్పాటు చేశారని, అదే ఏడాది జూన్‌లో ప్లాట్లను కొనుగోలు చేశామని వివరించారు. వెంచర్‌లో రోడ్లు వేసి ప్లాట్లు చేసి రాళ్లను పాతారన్నారు. ప్లాట్లకు నంబర్లు వేయలేదు. నంబర్లు వేసి ప్లాట్లలో 10 శ్రీగంధం, 10 మలబారు వేప మొక్కలను నాటుతామని నమ్మబలికినట్లు తెలిపారు. కొంతకాలానికి అక్కడికి వెళ్లి చూస్తే హద్దు రాళ్లు, అంతర్గత రోడ్లు లేవన్నారు. నమ్మించి మోసం చేసిన ఖమ్మం జిల్లా కేంద్రానికి చెందిన బానోత్ శేఖర్, బానోత్ రాజు, గుగులోత్ రాజారావు అనే వ్యక్తులపై విచారణ చేసి న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు.

కారు ఢీకొని ముగ్గురికి తీవ్రగాయాలు

నలుగురికి స్వల్పగాయాలు

మహబూబాబాద్ రూరల్ : కారు ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలైన ఘటన జిల్లా కేంద్రం శివారులోని రాళ్లవాగు సమీపంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. మహబూబాబాద్ వైపు నుంచి కేసముద్రం వైపునకు వెళుతున్న కారు ఎదురుగా వస్తున్న ఆటో, రెండు ద్విచక్ర వాహనాలను ఢీ కొట్టింది. ఈప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు, నలుగురికి స్వల్పగాయాలయ్యాయి. మండలంలోని వేమునూరు గ్రామానికి చెందిన బానోతు సురేష్, భార్య భూమిక కుమారుడు జయవర్ధన్‌తో బైక్‌పై మహబూబాబాద్‌లోని ఆస్పత్రికి వెళ్తున్నారు. ఈదులపూసపల్లిచెందిన బండి రవీందర్ తన ఆటోలో ప్రయాణికురాలు జక్కుల కాశమ్మను తీసుకుని మహబూబాబాద్ వైపునకు వస్తున్నాడు. అదేవిధంగా చెన్నకిష్టాపురం గ్రామానికి చెందిన తండ్రి కొడుకులు రామరాజు వెంకన్న, ప్రశాంత్ తమ బైక్‌పై మానుకోటకు వస్తున్నారు. ఈ మూడు వాహనాలు ఒకదాని వెనుకాల ఒకటి వస్తుండగా ఎదురుగా కారు అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో వాహనాలన్నింటికీ ప్రమాదాలు సంభవించాయి. ఈ ఘటనలో వెంకన్న, ప్రశాంత్, జయవర్ధన్‌కు తీవ్రగాయాలుకాగా వెంటనే చికిత్స నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు.

కుంభమేళాలో కేసముద్రం వాసి అదృశ్యం



కాసాని భిక్షం

కేసముద్రం: ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాకు వెళ్లిన కేసముద్రం మున్సిపాలిటీకి చెందిన కాసా ని భిక్షం అనే వ్యక్తి తప్పిపోయాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జనవరి 20న కేసముద్రంవిలేజ్‌కి చెందిన కాసాని భిక్షం, మల్లమ్మ దంపతులు, మరో 30 మంది జంటలతో కలిసి బస్సులో విహారయాత్రకు బయల్దేరారు. ఈ క్రమంలో జనవరి 27న ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభమేళాలో కాసాని భిక్షం అందరితోపాటు నది స్నానానికి వెళ్లాడు. అక్కడి నుంచి బయటకు వచ్చాక, జనంలో తప్పిపోయాడు. దీంతో అతడి కోసం ఎక్కడ గాలించినా ఆచూకీ లభించలేదు. ఈ మేరకు అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి

- బండారు వెంకటరమణ



నియామక పత్రాలు అందజేస్తున్న వెంకటరమణ

మరిపెడ/ మరిపెడ రూరల్: జనాభా ప్రాతిపదికన బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటరమణ అన్నారు. ఆదివారం మరిపెడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటరమణ మాట్లాడారు. దేశ జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలకు చట్ట సభల్లో తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీ నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కేటాయించి తగు స్థానాల్లో పోటీ చేసేల బీసీలకు సముచిత స్థానం కల్పించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. అనంతరం మరిపెడ మండలం, పట్టణ నూతన కమిటీలను నియమించారు. మండల అధ్యక్షుడిగా తానంచర్ల గ్రామానికి చెందిన దిగజర్ల ముఖేశ్, ప్రధాన కార్యదర్శిగా వీరారం గ్రామానికి చెందిన మామిడాల మునేశ్, మరిపెడ పట్టణ అధ్యక్షుడిగా దేవరశెట్టి లక్ష్మీనారాయణ నియమించి పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మురళీధర్ స్వామి, నాయకులు తోట లాలయ్య, గంధసిరి కృష్ణ, గంగరబోయిన రమేశ్ పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలు చేయాలి



నిరసన తెలుపుతున్న కేవీపీఎస్ నాయకులు

నెహ్రూసెంటర్: దేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేసి నిధులు వారి అభివృద్ధికే ఖర్చు చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రాంమూర్తి అన్నారు. దళితులు, అణగారి వర్గాలకు నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదరికం కాదు పేదల్ని నిర్మూలించే బడ్జెట్ కావాలని అన్నారు. దేశ వ్యాప్తంగా 20 కోట్ల జనాభా కలిగిన దళితులకు బడ్జెట్‌లో దమాషా ప్రకారం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం గత పదేళ్ళుగా అంకెలను పెంచుతుందే తప్పా ఖర్చు చేయడంలో విఫలమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చీపిరి యాకయ్య, దైద సురేందర్, నూనె శ్రీనివాస్, పిట్టల ఉపేందర్, చిన్ని ఉపేందర్, బేతమల్ల వెంకటాద్రి, వీరభద్రం, శ్రీను, రమేష్, మాదాసు శ్రీను, జగన్నాథం, శంకర్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికులందరూ లేబర్‌కార్డు కలిగి ఉండాలి

మరిపెడ: లేబర్ కార్డు అనేది అసంఘటిత రంగంలో పని చేసే కార్మికులకు ప్రభుత్వం జారీ చేసే గుర్తింపు కార్డు అని, అర్హులైన ప్రతి ఒక్క కార్మికుడు లేబర్ కార్డు కలిగి ఉండాలని భవన నిర్మాణ కార్మిక సంఘం మరిపెడ మండల అధ్యక్షుడు ధరావత్ వెంకన్న అన్నారు. మరిపెడ మండల కేంద్రంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం భవనంలో ఆదివారం భవన నిర్మాణ నూతన క్యాలెండర్‌ను కార్మికులతో కలిసి వెంకన్న ఆవిష్కరించారు. లేబర్ కార్డు ద్వారా కార్మికులకు ఆరోగ్య సంరక్షణ, బీమా, సామాజిక భద్రతా పథకాలు వంటి ప్రయోజనాలు కార్మికులకు లభిస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు బానోతు మల్సూర్, గౌరవ సలహాదారులు కొండయ్య, అల్వాల ఉపేందర్, రత్నాచారి, మల్లేష్, రమేష్, దేవరశెట్టి కృష్ణమూర్తి, మట్టి మురళి, గంజి శ్రీను, నరేష్, రాడ్డు ఉపేందర్, వెంకటేశ్వర్లు, చంటి, సైదులు, తదితర కార్మికులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ సీపీఎం రాస్తారోకో



గార్ల: రాస్తారోకో చేస్తున్న నాయకులు



నెల్లికుదురు: దిష్టిబొమ్మను దహనం..

గార్ల: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ ఆదివారం గార్లలో సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాసరావు మాట్లాడారు. పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పూర్తిగా కార్పొరేట్ శక్తులకు ప్రయోజనం చేకూర్చేలా ఉందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా, రాష్ట్రానికి రావాల్సిన వాటా కేటాయించుకోవంలో విఫలం అయ్యారని మండిపడ్డారు. కార్యక్రమంలో నాయకులు అంబటి వీరస్వామి, మౌలానా, వీరభద్రం, టి నాగేశ్వరరావు, ప్రవీణ్, రాంబాబు, కోటయ్య, పాషా, సాయి, రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాల దిష్టిబొమ్మ దహనం

నెల్లికుదురు: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దళితులకు ఎలాంటి ఉపయోగం లేదని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని నిరసిస్తూ మునిగలవీడు గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు, ధళితులు అనసూర్య, పూలమ్మ, నీలమ్మ పాల్గొన్నారు.

కూలి డబ్బులను చెల్లించాలి

కేసముద్రం: ఉపాధి హామీ కూలీలకు చెల్లించాల్సిన కూలి డబ్బులను వెంటనే చెల్లించాలని సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజ్ డిమాండ్ చేశారు. ఆదివారం కేసముద్రంలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024 వ సంవత్సరంలో ఉపాధి హామీ కూలీలు ఆటోల్లో వెళ్లి, పనులు చేసినప్పటికీ నేటి వరకు డబ్బులు చెల్లించలేదన్నారు. ఇప్పటికైనా డబ్బులు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

నేడు వేంకటేశ్వర విగ్రహ ప్రతిష్ఠాపన

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మండలంలోని ముడుపుగల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయమూర్తి ప్రతిష్ఠాపన మహోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీవారి ప్రతిష్ఠ జరుగుతుందని ఆలయ నిర్మాణకర్త యాస వెంకటరెడ్డి ఆదివారం తెలిపారు. త్రిదండి శ్రీరామచంద్ర రామానుజ జీయర్ స్వామి ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామి యంత్ర, మూర్తి ప్రతిష్ఠ, ధ్వజస్తంభ శిఖరప్రతిష్ఠాపన మహోత్సవాలు జరుగుతాయని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఎస్కే ఆగ్రోస్ పరిశ్రమ ప్రారంభం



దోర్నకల్: దోర్నకల్ ప్రాంతంలో మొదటిసారిగా సుమారు వెయ్యి మందికి ఉపాధి కల్పించే పరిశ్రమగా తొడేళ్లగూడెం గ్రామ సమీపంలో ఎస్కే ఆగ్రోస్ ప్రారంభమైందని ఎండీ నంద్యాల సత్యనారాయణ అన్నారు. తొడేళ్లగూడెం ఏర్పాటు చేసిన పరిశ్రమను ఆదివారం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈపరిశ్రమలో మిరప పంటను సేకరించి దాని నుంచి నూనె తీయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్కె ఆగ్రోస్ ఎంపీ నంద్యాల సత్యానారాయణ, నంద్యాల కృష్ణమూర్తి, శివకృష్ణ, గోపాలకృష్ణ, పీఆర్వో శివప్రసాద్ పాల్గొన్నారు.

విరాళాలు అందజేత



చిన్నగూడూరు: మండలంలోని గంగమ్మ తల్లి ఆలయం ఇటీవల ఆకేరువాగు ఉధృతికి పూర్తిగా ధ్వంసమైంది. పునర్నిర్మాణం కోసం మండల కేంద్రానికి చెందిన యాదవ సంఘం నాయకులు దాతల నుంచి విరాళాలు సేకరిస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన పిల్లి వెంకన్న రూ.50 వేలు, వడ్ల కొండ లింగమూర్తి, మద్దెల రమేష్, చిత్తారి లింగరాజు, పెండ్యాల ప్రభాకర్ రూ.10 వేలు చొప్పున విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు కొమ్ము నర్సయ్య, చిత్తారి వీరన్న, కొమ్ము మల్లయ్య, బొల్లు వెంకన్న, కొమ్ము రమేష్, మురారి సురేష్, కొమ్ము కృష్ణ, కొమ్ము ఉపేందర్ పాల్గొన్నారు.

తెలంగాణలో ప్రత్యామ్నాయ శక్తి టీడీపీ

మహబూబాబాద్: రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ప్రత్యామ్నాయ శక్తిగా నిలుస్తుందని టీటీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి అత్యధికంగా పార్టీ సభ్యత్వ నమోదు చేసిన సందర్భంగా పార్టీ శ్రేణులు పుల్లయ్యను జిల్లా కేంద్రంలో సన్మానించారు. అనంతరం పుల్లయ్య మాట్లాడుతూ.. తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమామ్, ఐలయ్య, శివ, అనిల్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాలకు ఉపయోగకరంగా బడ్జెట్

గార్ల: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేలా ఉందని బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు జి.నాగమణి అన్నారు. ఆదివారం గార్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ బడ్జెట్ రైతులు, పేదలు, మధ్య తరగతి ఉద్యోగులకు ఊరట కలిగించేలా ఉందన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రతీ నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేసి, తన స్వంత నియోజకవర్గం కొడంగల్‌కు మాత్రం 20,000 ఇళ్లు ఇచ్చారని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో రేవంత్‌రెడ్డి పక్షపాతం చూపలేదా? అని ఆమె ప్రశ్నించారు.

ఆంజనేయస్వామి విగ్రహ పున:ప్రతిష్ఠాపన

తొర్రూరు రూరల్: మండలంలోని మడిపెల్లిలో ఆంజనేయస్వామి విగ్రహ పున:ప్రతిష్ఠాపన ఆదివారం కన్నుల పండువగా నిర్వహించారు. అర్చకులు నాగేశ్వరశర్మ, నరసింహమూర్తి, రాంబాబు, సోంబాబుశర్మ ఆధ్వర్యంలో హోమాలు, అర్చనలు, అభిషేకాలు, గణపతిపూజ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం మహాఅన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు రామసహాయం కిషోర్‌రెడ్డి, మహేశ్‌రెడ్డి, అనిల్ రెడ్డి, మహబూబ్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, విద్యాసాగర్, రామలింగం, రాములు, సంపత్, భక్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలను నిర్మించాలి

కురవి: మండల కేంద్రంలో కూల్చివేసిన పాఠశాల స్థలంలో జూనియర్ కళాశాలను నిర్మించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని పాఠశాల కూల్చిన స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ.. పాఠశాల స్థలంలోనే జూనియర్ కాలేజీ నిర్మించాలని, స్థలాన్ని కమర్షియల్ రంగానికి వినియోగించవద్దని కోరారు. హనుమంతు, ప్రవీణ్, హేమంత్, రాజేశ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూనాయక్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే

కురవి: మహబూబాబాద్ మాజీ సర్పంచ్ భూక్యా నెహ్రూనాయక్ మాతృమూర్తి భూక్య లక్ష్మి మండలంలోని నేరడ శివారు కాకుల బోడుతండా(కీమాతండా)లో ఆదివారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ దంపతులు, మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యేలు డీఎస్ రెడ్యానాయక్, శంకర్‌నాయక్‌లు వేర్వేరుగా మృతదేహాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళులు అర్పించారు. కురవి ఆలయ చైర్మన్ రవీందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, రామచంద్రరావు, శ్రీరామ్‌నాయక్, ప్రకాశ్‌రెడ్డి, సత్యనారాయణ, రవీందర్, లచ్చిరాంనాయక్, పిచ్చిరెడ్డి ఉన్నారు.